

# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

సంపుటి : 4 | సంచిక : 12 | సెప్టెంబర్ 18 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించుటకు సంప్రదించండి...
9490056011,9603969335





# అక్రమార్కులకు అండాదండా..

## కబ్జారాయుళ్లకు సహకరిస్తున్న సబ్ రిజిస్ట్రార్లు..!




- ఖాళీ స్థలాలే టార్గెట్.. నకిలీ పత్రాలతో కబ్జాలు
- డాక్యుమెంట్ రైటర్ల పాత్రపై అనుమానాలు
- డబుల్ రిజిస్ట్రేషన్లతో స్థలాలు స్వాహా చేస్తున్న కబ్జాదారులు
- ఈసీలను పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే ఆరోపణలు
- అధికారుల సహకారంతోనే అక్రమ రిజిస్ట్రేషన్లంటూ ప్రచారం
- మూడో టౌన్ పరిధిలో 50 గజాల స్థలంపై ఫేక్ డాక్యుమెంట్ల వ్యవహారం
- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. నిందితుల అరెస్ట్

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కబ్జారాయుళ్లు బరితెగిస్తున్నారు.. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు.. నకిలీ పత్రాలను సృష్టించి ఇతరుల స్థలాలను కబ్జా చేస్తున్నారు. నిజామాబాద్ ఇల్లీగల్ రిజిస్ట్రేషన్స్ అక్రమార్కులకు అండాదండా.. కబ్జారాయుళ్లకు సహకరిస్తున్న సబ్?రిజిస్ట్రార్లు..!

కబ్జారాయుళ్లు బరితెగిస్తున్నారు.. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు.. నకిలీ పత్రాలను సృష్టించి ఇతరుల స్థలాలను కబ్జా చేస్తున్నారు. నిజామాబాద్?: ఇల్లీగల్ రిజిస్ట్రేషన్ ట్రేషన్స్ కబ్జారాయుళ్లు బరితెగిస్తున్నారు.. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు.. నకిలీ పత్రాలను సృష్టించి ఇతరుల స్థలాలను కబ్జా చేస్తున్నారు. తాజాగా నిజామాబాద్?జిల్లా నగరంలో వెలుగు చూసిన పలు ఘటనలే ఇందుకు నిదర్శనం. కబ్జాలకు పాల్పడుతున్న వారిలో డాక్యుమెంట్? రైటర్ల హస్త ఉండడం.. వారికి సబ్? రిజిస్ట్రార్లు సైతం సహకరిస్తుండడం ఆందోళన కలిగించే విషయం.నిజామాబాద్? నగరంలో అక్రమార్కులకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. తాజాగా కొందరు వ్యక్తులు త్రీ టౌన్? పోలీస్? స్టేషన్? పరిధిలో 50 గజాల స్థలాన్ని కాజేసేందుకు ఫేక్? డాక్యుమెంట్లు సృష్టించారు. అయితే బాధితురాలు మూడో టౌన్? పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టి నిందితులను అరెస్ట్? చేశారు.

**ఇల్లీగల్ రిజిస్ట్రేషన్స్ దొరికింది కొందరే..**

తాజాగా నకిలీ సర్టిఫికెట్లతో దొరికిపోయిన వారే కాదు.. ఇలా జిల్లాలో చాలా మంది నకిలీ పత్రాలతో స్థలాలు కాజేస్తున్నారు. అధికారుల సహకారంతో డబుల్? రిజిస్ట్రేషన్లు చేయిస్తూ స్థలాలను రాత్రిరాత్రే తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. డాక్యుమెంట్? రైటర్లు, రిజిస్ట్రేషన్? శాఖ సిబ్బంది సహకారం ఉండడంతోనే ఫేక్? డాక్యుమెంట్లు పుట్టుకొస్తున్నాయని తెలుస్తోంది.

**ఇల్లీగల్ రిజిస్ట్రేషన్ అధికారుల సహకారం..**

నకిలీ ప్రతాలతో రిజిస్ట్రేషన్లు జరుగుతుండడం వెనుక సబ్ రిజిస్ట్రార్ల పాత్ర ఉందనే ప్రచారం ఉంది. దొడ్డి దారిలో డబ్బులు సంపాదించేందుకు అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. పలువురు డాక్యుమెంట్? రైటర్లను తమ గుప్పిట్లో ఉంచుకుని అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారు. కనీసం ఈసీని కూడా పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారాలు తరచుగా వెలుగు చూస్తున్నా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు

(మిగతా 2వ పేజీలో..)

# బీసీ రాజ్యాధికార యాత్ర షురూ

- గోల్కొండ కోట నుంచి మల్లన్న పాదయాత్ర ప్రారంభం
- జెండా ఆవిష్కరించి పాదయాత్రకు శ్రీకారం చుట్టిన తీన్మార్ మల్లన్న
- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, బీసీ సంఘాల ప్రతినిధులు
- 14 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నట్లు టీఆర్పీ ప్రకటన
- గోల్కొండ నుంచి కాకతీయ కోట వరకు తొలి దశ
- "రాజ్యాధికారం లేకుండా బీసీల బతుకులు మారవు" - టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

తెలంగాణలో బీసీల

(మిగతా 2వ పేజీలో..)



# సెమీకాన్ ఇండియా-2026'కు ప్రధాని మోదీ శ్రీకారం

న్యూఢిల్లీ : దేశీయ సెమీకండక్టర్ తయారీకి మరింత ఊతమిచ్చేలా కీలక ముందడుగు వేసింది భారత్. సెమీకాన్ ఇండియా-2026 సదస్సులో భాగంగా.. పంజాబ్‌లోని మొహాలీ సీడీఐఎల్ సెమీకండక్టర్ ఏటీఎంపీ ప్లాంట్, గుజరాత్‌లోని పల్సానా సుచీ సెమీకాన్ ఓశాట్ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తిని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చలు




(మిగతా 2వ పేజీలో..)

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (ప్రజా మలుపు) :**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదలైంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్‌తో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల ఓటరు జాబితాను ఈసీ




(మిగతా 2వ పేజీలో..)

# ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజా పాలన : సీఎం రేవంత్ రెడ్డి

- గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు
- ప్రజాపాలన దినోత్సవం.. జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎం రేవంత్

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడినవారికి ఘన నివాళు లర్పించారు. నిరంకుశ పాలనపై పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ నేల ఎప్పటికప్పుడు ప్రజాచైతన్యాన్ని రగిలించిందన్నారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిందని గుర్తుచేశారు. అదే సమయంలో దోపిడీ, వెట్టిచాకిరి,

(మిగతా 2వ పేజీలో..)



## ఉద్యమకారులు అప్పులపాలైతే.. కేసీఆర్ కుటుంబం వేల కోట్లు గడించింది: మంత్రి పొంగులేటి

ఒకప్పుడు ఒక్క ఎకరం మాత్రమే ఉన్న కేటీఆర్‌కు నేడు వందల ఎకరాల భూ సామ్రాజ్యం ఎక్కడినుంచి వచ్చిందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆరోపించారు. అధికారాన్ని చూసుకుని.. ధరణి ఆయుధంగా.. ప్రభుత్వ, దళితుల భూములే లక్ష్యంగా..

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## అక్రమార్కులకు అండాదండా.. కబ్జారాయుళ్లకు సహకరిస్తున్న సబ్?రిజిస్ట్రార్లు..!

(మొదటి పేజీ తరువాయి)

తాత్సారం వహిస్తున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ల శాఖలో ఏసీబీ దాడులు జరిగినప్పటికీ సబ్? రిజిస్ట్రార్ల తీరు మారకపోవడం గమనార్హం.

ఇల్లీగల్ రిజిస్ట్రేషన్స్ వెలుగులోకి రాని అక్రమ రిజిస్ట్రేషన్లు ఎన్నో..

నగరంలోని మూడో టౌన్? పరిధిలోని అక్రమ రిజిస్ట్రేషన్? వ్యవహారం వెలుగులోకి రాగా.. ఈ విషయమై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టించిన ముఠాకు సహకరించిన వారి కూపీ లాగుతున్నారు. మరోవైపు వెలుగులోకి రాని అక్రమ రిజిస్ట్రేషన్లు ఎన్నో ఉన్నాయని.. వాటిని బయటకు వెలికితీయాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

## ఉద్యమకారులు అప్పులపాలైతే.. కేసీఆర్ కుటుంబం వేల కోట్లు గడించింది: మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

కల్వకుంట్ల కుటుంబం భూ దోపిడీకి తెరలేపిందని ఆయన ధ్వజమెత్తారు. తండ్రి భూ దందాలను చూశాం.. ఇప్పుడు 'డ్రా'మారావు భూదోపిడీలను చూద్దాం..' అంటూ కేటీఆర్‌పై మంత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. ' ఏళ్ల తరబడి కేటీఆర్ తన అమెరికా సక్సెస్ గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు.. చిన్నప్పటి నుంచే తనకు వందల ఎకరాల భూములు ఉన్నాయని చెప్పుకున్నారు. కానీ కేటీఆర్ స్వయంగా దాఖలు చేసిన 2009 ఎన్నికల అఫిడవిట్ మాత్రం ఒక్క ఎకరం భూమి ఉన్నట్లు చెబుతోంది. మరి 1 ఎకరం భూమి, వందల ఎకరాలుగా, వేల కోట్ల విలువైన భూములుగా ఎలా మారింది? ' అని మంత్రి నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు అప్పులపాలైతే.. కేసీఆర్ కుటుంబం మాత్రం వేల కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టుకుందని మంత్రి ఆరోపించారు. అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం భారీ ఆస్తులను కూడబెట్టుకుందని దుయ్యబట్టారు. కుటుంబ పాలనలో అక్రమంగా ఆస్తులను కూడబెట్టుకున్న కేటీఆర్ ఇప్పుడు తెలంగాణకు నీతులు చెబుతుంటే.. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు.

## సెమీకాన్ ఇండియా-2026'కు ప్రధాని మోదీ శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయన్నారు. దేశంలో సుమారు 3వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లోనూ భారత్ 7.8 శాతం త్రైమాసిక వృద్ధిరేటును సాధించిందని పేర్కొన్నారు. సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ద ఎకోసిస్టమ్' అనే థీమ్‌తో సెమీకాన్ ఇండియా-2026 కార్యక్రమాన్ని భారత్ చేపట్టింది. సెమీకండక్టర్ రంగానికి చెందిన అంతర్జాతీయ, భారతీయ కంపెనీలు, విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యా సంస్థలు, విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. సెమీకండక్టర్ తయారీలో అవసరమైన ముడి పదార్థాలు, పరికరాలు, చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్స్, సిస్టమ్స్ వరకు మొత్తం ప్రక్రియనంతా ఒకే వేదికపై ప్రదర్శిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సు, ప్రదర్శనలో 600కుపైగా కంపెనీలు పాల్గొంటున్నాయి. సుమారు 50 వేల మంది సందర్శకులు హాజరవుతున్న ఈ కార్యక్రమంలో.. 52 దేశాలకు చెందిన ప్రతినిధులు, 400కుపైగా ఎగ్జిక్యూటివ్‌లు, 150 మందికి పైగా వక్తలున్నారు.కాగా.. సెమీకండక్టర్ రంగంలోని మొత్తం వాల్యూ చైన్‌ను ప్రజలకు పరిచయం చేసేందుకు 'శాండ్ టూ సిలికాన్ టూ సిస్టమ్స్' పేరిట స్పెషల్ ఎక్స్పీరియన్స్ షోను ఏర్పాటుచేశారు. ఇసుక నుంచి సిలికాన్ తయారీ, అక్కడి నుంచి చిప్, చివరకు ఎలక్ట్రానిక్ వ్యవస్థగా మారే ప్రక్రియను ఇందులో చూపిస్తున్నారు. ఇందుకోసం జపాన్, దక్షిణ కొరియా, మలేసియా, నెదర్లాండ్స్, సింగపూర్, స్వీడన్ దేశాలకు చెందిన 6 ప్రత్యేక పెవీలియన్లను ఏర్పాటుచేశారు. 12 రాష్ట్రాల బూత్‌లతో పాటు స్టార్టప్ పెవీలియన్, ఇన్నోవేషన్ షోకేస్, విద్యార్థుల హ్యాకథాన్, నైపుణ్యాభివృద్ధి పెవీలియన్‌నూ ఏర్పాటుచేశారు. చిప్‌ల తయారీ నుంచి వాటి ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పన వరకు సెమీకండక్టర్ తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇవి కీలకపాత్ర పోషించనున్నాయి. దేశంలో సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సాంకేతిక భాగస్వామ్యాలు, మానవ వనరుల అభివృద్ధికి ఈ సదస్సు వేదికగా నిలుస్తోంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసింది. పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఈ నెల 20న పబ్లిక్ నోటీసు జారీ చేయబడుతుంది. నవంబర్ 6 వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరించి, నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తారు. తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు -- ఓటర్ల జాబితా షెడ్యూల్. 2027 మార్చిలో ఖాళీ కానున్న మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు కొత్త ఓటర్ల జాబితా సిద్ధం చేయనున్నారు. సెప్టెంబర్ 28: ప్రజా నోటీసు అక్టోబర్ 15: తొలి పునఃప్రచురణ. అక్టోబర్ 25: రెండో పునఃప్రచురణ. నవంబర్ 6: ఫారం-18 దరఖాస్తులకు చివరి తేదీ. నవంబర్ 25: ముసాయిదా ఓటర్ల జాబితా. నవంబర్ 25 -- డిసెంబర్ 10: క్లెయిమ్‌లు, అభ్యంతరాలు. డిసెంబర్ 25: క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం. డిసెంబర్ 30: తుది ఓటర్ల జాబితా. ప్రస్తుత జాబితాలో పేరు ఉన్న గ్రాడ్యుయేట్లు కూడా కొత్త ఫారం-18లో మళ్లీ దరఖాస్తు చేయాలి. అవసరమైన ధ్రువపత్రాల ధృవీకరించిన కాపీలు సమర్పించాలి. ఆన్‌లైన్‌లో సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా లేదా సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద ఫారం-18తో అవసరమైన ధృవపత్రాలను సమర్పించవచ్చు.

# ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజా పాలన : సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అణచివేతలు పెరిగాయని తెలిపారు. చివరిదశలో రజాకారుల దౌర్జన్యాలు మితిమీరిపోయాయన్నారు. 1948 సెప్టెంబర్ 17న సైనిక చర్యతో భారత్‌లో హైదరాబాద్ విలీనమైందని సీఎం వెల్లడించారు. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. ప్రజాపాలన అంటే ప్రజల హక్కులను కాపాడటమన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ పాలన సాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని తెలిపారు. రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేశామని.. దీని ద్వారా 25.35 లక్షల మంది రైతు కుటుంబాలకు లబ్ధిచేకూరినట్లు చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వ్యవసాయం, రైతు సంక్షేమానికి 32 నెలల్లో రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 43 లక్షల కుటుంబాలకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి పంపామని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు. 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని.. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ.38,595 కోట్లతో 122.9 కి.మీ. మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. 55 కి.మీ. పరిధిలో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టామన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంచడమే లక్ష్యమన్నారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. డిసెంబర్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026లో ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ ఆవిష్కరిస్తామని అన్నారు. 'చరిత్రను మరిచిపోం.. చరిత్ర దగ్గరే ఆగిపోం. పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అటు తెలంగాణ అసెంబ్లీలోనూ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు హాజరయ్యారు.

# బీసీ రాజ్యాధికార యాత్ర షురూ

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, రాజ్యాధికారమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన 'బీసీ రాజ్యాధికార యాత్ర' గురువారం చారిత్రక గోల్కొండ కోట నుంచి ప్రారంభమైంది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించి ఏడాది పూర్తయిన రోజునే మల్లన్న గారు తన సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.

యాత్ర ప్రారంభానికి ముందు గోల్కొండ కోటపై అమ్మవారిని దర్శించుకున్న మల్లన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలు, అభిమానులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి పాదయాత్రగా బయలుదేరారు. యాత్ర ప్రారంభ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చారు. తెలంగాణలో బీసీలను రాజకీయంగా చైతన్యపరచడం, వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక వాటాపై చర్చను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని,రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. తొలి దశలో గోల్కొండ కోట నుంచి వరంగల్‌లోని కాకతీయ కోట వరకు యాత్ర కొనసాగుతుందని అన్నారు.

ఇంటింటికీ 'బీసీ రాజ్యాధికారం' నినాదం

గోల్కొండ నుంచి ప్రారంభమైన తొలి రోజు పాదయాత్ర లంగర్‌హౌస్, గుడిమల్కాపూర్, కార్వాన్ తదితర ప్రాంతాల మీదుగా జియాగూడ వైపు సాగింది. మార్గమధ్యలో జెండా ఆవిష్కరించి, కార్నర్ మీటింగుల్లో మల్లన్న బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, ప్రభుత్వ విధానాలు, బీసీలకు ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలను ప్రస్తావించారు."బీసీలకు కేవలం సంక్షేమ పథకాలు అందించడం మాత్రమే సామాజిక న్యాయం కాదు. విధాన నిర్ణయాలు తీసుకునే స్థానాల్లోనూ వారికి తగిన ప్రాతినిధ్యం ఉండాలి" అన్నది తమ రాజకీయ వాదనగా మల్లన్న గారు వివరించారు. గ్రామగ్రామాన, ఇంటింటికీ వెళ్లి బీసీ రాజ్యాధికారం అవసరాన్ని వివరిస్తామని చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లో రెడ్డి,వెలమ,కమ్మ సామాజిక వర్గాలకు దశాబ్దాలుగా అధిక ప్రాతినిధ్యం లభించిందని, బీసీలకు మాత్రం వారి జనాభాకు అనుగుణమైన రాజకీయ అవకాశాలు దక్కలేదని మల్లన్న వివరించారు. ఈ పరిస్థితిని మార్చడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజకీయ లక్ష్యమని స్పష్టం చేశారు.కులగణన, బీసీ రిజర్వేషన్లు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను యాత్ర పొడవునా ప్రజల ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

"ఓటు మనది.. నిర్ణయం కూడా మనదే కావాలి"

బీసీలు రాజకీయంగా చైతన్యవంతులై తమ సమస్యలు, ప్రాతినిధ్యం, విధానాల ఆధారంగా రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని మల్లన్న పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలను గుర్తుచేసుకునే రాజకీయాలకు బదులుగా, నిరంతరం వారి సమస్యలను చర్చించే రాజకీయ వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు.విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు, వ్యవసాయం, చిన్న వ్యాపారాలు, వృత్తిదారుల సమస్యలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వంటి అంశాలను కూడా పాదయాత్రలో ప్రస్తావిస్తామని చెప్పారు. బీసీల్లోని వివిధ కులాల సమస్యలను ప్రాంతాలవారీగా తెలుసుకొని వాటిని రాజకీయ ఎజెండాగా మార్చడమే తమ ఉద్దేశమని అన్నారు

గోల్కొండ నుంచి కాకతీయ కోట వరకు తొలి దశ

చారిత్రక గోల్కొండ కోటను యాత్ర ప్రారంభానికి ఎంచుకోవడం వెనుక రాజకీయ, చారిత్రక ప్రతీకాత్మకత ఉందని టీఆర్పీ నేతలు పేర్కొన్నారు. తొలి దశలో గోల్కొండ నుంచి వరంగల్ కాకతీయ కోట వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ ప్రకటించింది. ప్రతి ప్రాంతంలో స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకోవడం, బీసీ సంఘాలు, విద్యార్థులు, యువత, మహిళలు, వృత్తిదారులు, రైతులు, ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించడం, కార్నర్ మీటింగుల ద్వారా పార్టీ రాజకీయ లక్ష్యాన్ని వివరించడం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొంది.యాత్రలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో ప్రజల నుంచి వచ్చే సమస్యలను నమోదు చేసుకొని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్టీ భవిష్యత్ విధానాల రూపకల్పనలో ఉపయోగించనున్నట్లు తెలిపారు.

ఏడాది పూర్తి చేసుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ

సరిగ్గా ఏడాది క్రితం, 2025 సెప్టెంబర్ 17న తీన్మార్ మల్లన్న తన రాజకీయ పార్టీ పేరును 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'గా ప్రకటించారు. ఏడాది పూర్తయిన సందర్భంగా అదే సెప్టెంబర్ 17న గోల్కొండ నుంచి బీసీ రాజ్యాధికార యాత్ర ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.పార్టీ ఏర్పాటైనప్పటి నుంచి బీసీ రాజకీయ ప్రాతినిధ్యాన్ని ప్రధాన ఎజెండాగా ముందుకు తీసుకెళ్తున్నామని టీఆర్పీ నేతలు పేర్కొన్నారు. పార్టీ రెండో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సమయంలో పాదయాత్ర ద్వారా గ్రామస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని విస్తరించడంతో పాటు బీసీ రాజ్యాధికార నినాదాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తెలిపారు.

వేలాది మందితో కదిలిన యాత్ర

యాత్ర ప్రారంభం సందర్భంగా గోల్కొండ పరిసర ప్రాంతాల్లో టీఆర్పీ జెండాలు, బీసీ రాజ్యాధికార నినాదాలతో పార్టీ కార్యకర్తలు సందడి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు, యువత తరలివచ్చారు. మల్లన్నకు సంఘీభావం ప్రకటిస్తూ పలువురు సంఘాల ప్రతినిధులు యాత్రలో పాల్గొన్నారు. యాత్రకు మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ) తో పాటు బంజారా సేవా దల్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గోల్కొండ కోట నుంచి మొదలైన ఈ యాత్రను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, బీసీ రాజ్యాధికారం, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం అనే మూడు ప్రధాన అంశాలపై ప్రజల్లో విస్తృత చర్చ తీసుకురావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. 14 వేల కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో ప్రతి గ్రామానికి వెళ్లి బీసీలతో నేరుగా మాట్లాడటం, వారి సమస్యలు తెలుసుకోవడం, రాజకీయ ప్రాతినిధ్యంపై చైతన్యం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మేధావులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఎంబీటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

జనం మధ్యలోకి మల్లన్న...

పాదయాత్రలో సామాన్య వ్యాపారుల గుండె చప్పుడు విన్న జననేత.!రోజు గడిస్తేనే మా ఇల్లు గడిచే పరిస్థితి అన్నా. ఈ రోడ్ల మీద ఎప్పుడు పోలీసులు వస్తారో, ఎప్పుడు మున్సిపాలిటీ వాళ్లు మా బండ్లు తోసేస్తారో అన్న భయంతో బతుకుతున్నాం... మాకు ఒక అండ దొరికింది నీ రూపంలోనే. మా భవిష్యత్తుకు భరోసా ఇచ్చేది నువ్వే అన్నా.!మా పొట్టకూటి కోసం మేము పడే గోస నీకు తెలిసినంత ఎవరికీ తెలియదు. ఏసీ కార్లల్లో తిరిగేటోళ్లకు మా బాధలు ఏం తెలుస్తాయి.? మా లాంటి సామాన్యుల కష్టం తెలిసిన నువ్వు సీఎం కుర్చీ ఎక్కితేనే మా బతుకులకు ఒక దారి దొరుకుతది అన్నా.!

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ | శుక్రవారం | 18 | 2026



# చెరిపేస్తే చెరగని చరిత్ర.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం




**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పైల్ల ఆశయ్య**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;సెప్టెంబర్ 17:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం త్యాగాల చరిత్రను ఎవరూ చెరిపేయలేరని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పైల్ల ఆశయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా గురువారం జన్నారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆశయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టమన్నారు.ఆకలి, అణిచివేత, వెట్టి చాకిరి, నిజాం నిరంకుశ పాలన, దొరల భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతులు సాగించిన పోరాటమే రైతాంగ సాయుధ పోరాటమన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం కూలీలు, రైతులు చేసిన పోరాటంలో వేలాది మంది ప్రజలు త్యాగాలు చేశారని తెలిపారు. దొరల గడీల ముందు తలవంచకుండా ఆత్మగౌరవం కోసం పోరాడిన కమ్యూనిస్టు యోధుల చరిత్రను మరుగునపరచడం సాధ్యం కాదన్నారు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిందని తెలిపారు. అయితే ఈ పరిణామం ఒక్కరోజులో జరిగినది కాదని, దాని వెనుక తెలంగాణ పల్లెల్లో ఏళ్ల తరబడి సాగిన రైతాంగ పోరాటం, ప్రజల త్యాగాలు, సాయుధ ప్రతిఘటన ఉన్నాయని పేర్కొన్నారు.1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1951 వరకు కొనసాగిందని, ఇది కేవలం పాలకుడి మార్పు కోసం జరిగిన పోరాటం కాదని ఆశయ్య అన్నారు. రైతుల హక్కులు, వెట్టి చాకిరి నిర్మూలన, దొరల ఆధిపత్యానికి ముగింపు వంటి సామాజిక లక్ష్యాలతో సాగిన ప్రజా ఉద్యమమని వివరించారు. చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా ప్రజల పోరాటాలు, త్యాగాలను గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొండగుర్ల లింగన్న, సీనియర్ నాయకులు బుచ్చయ్య, మండల నాయకులు అంబటి లక్ష్మణ్, మగ్గిడి జయ, ఒడిపల్లి ప్రమీల, దాసండ్ల రాజన్న, గుడ్ల రాజన్న, ఆత్రం రాజు, ఆత్రం రవి, దుర్గం దుర్గ ప్రసాద్, సోయం కిరణ్, పోతు విజయ, పర్ల కనకయ్య, వీ. చంద్రయ్య, కే. యశోద, మూతి రాజేందర్, ప్రకాష్, గడ్డం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి మరువలేనిది





**ఎస్టీ రిజర్వేషన్లు 6 నుంచి 10 శాతానికి పెంపు చారిత్రాత్మక నిర్ణయం: భూక్యా జాన్సన్ నాయక్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; సెప్టెంబర్ 17:**

ఖానాపూర్: గిరిజన, ఆదివాసీ సమాజ అభ్యున్నతి, ఆత్మగౌరవం, విద్య, ఉద్యోగాలు, భూమి హక్కులు, స్వయం పాలన కోసం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో చేపట్టిన కార్యక్రమాలు మరువలేనివని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, అనంతరం ఏఎంకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం గిరిజన విద్యార్థులు, యువతకు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించే నిర్ణయమని అన్నారు.గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గురుకుల విద్యాసంస్థలను విస్తరించడం, పోడు భూముల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం, గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూములను సాగుకు అనుకూలంగా అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఎస్టీ రైతులకు చెందిన 56,613 ఎకరాల భూమిని సాగుకు అనుకూలంగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు.

తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు

"మా తండాలో మా రాజ్యం" అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షకు అనుగుణంగా తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా స్వయం పాలనకు బాటలు వేశారని జాన్సన్ నాయక్ అన్నారు. హైదరాబాద్‌లో కొమురం భీమ్ ఆదివాసీ భవన్, సంత్ సేవాలాల్ బంజారా భవన్‌ల నిర్మాణం గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచాయని పేర్కొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

2023లో చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ ప్రకటించిన ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్‌లో ఎస్టీ రిజర్వేషన్లను 10 శాతం నుంచి 12 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చిందని జాన్సన్ నాయక్ అన్నారు. అర్హులైన గిరిజనులకు పోడు భూములపై హక్కు పత్రాలు అందించేందుకు అటవీ హక్కుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని కూడా ప్రకటించిందని గుర్తుచేశారు.అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ హామీల అమలుపై గిరిజన సమాజానికి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్టీ రిజర్వేషన్ల పెంపుతో పాటు పెండింగ్‌లో ఉన్న అర్హులైన గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.గిరిజన యువత విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, స్వయం ఉపాధి, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, గిరిజన ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల లో ప్రజా పాలన దినోత్సవం!

**జెండా ఆవిష్కరించిన మంత్రి అజారుద్దీన్**

**మన దునియా,జగిత్యాల జిల్లా: సెప్టెంబర్ 17**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రి అజారుద్దీన్‌కు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికా రులు విశేష సంఖ్య లో పాల్గొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్, జిల్లా లైబ్రరీ చైర్మన్ దినేష్. అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్లపాడు మండలంలో ఎంపీటీసీ/జడ్పీటీసీ సాధారణ ఎన్నికల 2026 పోలింగ్ స్టేషన్లపై రాజకీయ పార్టీల సమావేశం..

**మన దునియా,**





ఎడ్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీటీసీ/జడ్పీటీసీ సాధారణ ఎన్నికల 2026కు సంబంధించి రాజకీయ పార్టీల సమావేశం ఎంపీడీవో హేమలత దేవి అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది.ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని 58 పోలింగ్ స్టేషన్ల వివరాలను వివరించి, వాటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులఅభ్యంతరాలు,సూచనలు ఉన్నాయా అనే అంశంపై చర్చించడం జరిగింది.యడ్లపాడు మండలంలో మొత్తం 44,581 మంది ఓటర్లు ఉన్నట్లు, వారి సౌలభ్యం కోసం 58 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు అధికారులు తెలిపారు.అనంతరం, వచ్చే 19/09/2026న జిల్లా కలెక్టర్ ఆమోదంతో ఫైనల్ పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురించబడుతుందని అధికారులుతెలియజేశారు.ఈ సమావేశంలో సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పోలీసు అధికారులు

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 17**




మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్‌స్టేషన్‌లో అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం అర్ధరాత్రి దాడులు నిర్వహిం చారు. నిర్వహించిన ట్రాప్‌లో ఎస్ఐ జ్ఞానేం దర్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనే యులు లంచం కేసులో పట్టుబడ్డారు. పీడీఎస్ బియ్యం కేసుకు సంబంధించి బాధితుడికి స్టేషన్ బెయిల్ ఇప్పించడం తో పాటు భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూసేందుకు రూ.10 డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితు డుతో ఎస్సై, సీఐ కలిసి రూ"8.35 లక్షలకు ఒప్పందం కుదుర్చుకునట్లు సమాచారం.అయితే ఈ నెల 2 న బాధితుడీ నుండి 3.50 లక్షల రూపా యలు తీసుకున్నట్లు తెలిసింది, మిగతా డబ్బుల కోసం పోలీస్ అధికారుల వేధింపులు భరించ లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు పక్క సమాచారం ప్రకారం...మిగతా 5 లక్షలు తీసుకునేం దుకు గురువారం రాత్రి 12 గంటల ప్రాంతంలో కీసర పెద్ద చెరువు వద్దకు వచ్చిన ఎస్సై, సీఐ ని,ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్నా రు. కీసర పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు తనిఖీ లు చేపట్టారు. వీటితో పాటు పోలీస్ అధికా రుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిస్తు న్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్‌లో ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజల హక్కులు, జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా నిబంధనలు సవరించాలి: గవ్వల శ్రీకాంత్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా;జన్నారం, సెప్టెంబర్ 17:**




మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) చైర్‌పర్సన్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.టైగర్ జోన్‌కు తాము వ్యతిరేకం కాదని, అయితే వన్యప్రాణుల సంరక్షణతో పాటు అక్కడ నివసిస్తున్న ప్రజల జీవనోపాధి, మౌలిక వసతులు, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. టైగర్ జోన్ నిబంధనల కారణంగా పేదలకు మంజూరైన ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, ఇటుకలు, రాళ్లు, కట్టెలు వంటి నిర్మాణ సామగ్రి అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఇసుక తరలించే ట్రాక్టర్లను పట్టుకుని భారీగా జరిమానాలు విధించడం, వాహనాలను సుదీర్ఘకాలం అటవీ కార్యాలయాల్లో నిలిపివేయడం వల్ల పేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ సామగ్రిని ప్రభుత్వమే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.అటవీ ప్రాంతంలో గాలులు, వర్షాల కారణంగా నేలకూలిన చెట్లు, ఎండిన కట్టెలు నిరుపయోగంగా మారుతున్నాయని, వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ లేదా వేలం ద్వారా ప్రజలకు అందించే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. దీని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు ప్రజల అవసరాలు తీరుతాయని అన్నారు.అటవీ ప్రాంతంపై ఆధారపడి జీవించే ఆదివాసీ, గిరిజన కుటుంబాలకు పశువులు, మేకలు, గొర్రెల మేతకు, ఇప్ప పువ్వులు, పండ్లు తదితర అటవీ ఉత్పత్తుల సేకరణకు చట్టబద్ధమైన అవకాశాలు కల్పించాలని కోరారు. పోడు భూముల సమస్యలను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, వంతెనలు, కల్వర్టులు, సీసీ రోడ్లు వంటి అత్యవసర మౌలిక వసతుల నిర్మాణానికి అటవీ, వన్యప్రాణి సంరక్షణ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగించే నిబంధనలను సమీక్షించి అవసరమైన సడలింపులు కల్పించాలని అన్నారు.కవ్వాల్ టైగర్ జోన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర విచారణ జరిపి, వారి హక్కులు, జీవనోపాధి, అభివృద్ధి అవసరాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని NHRCను కోరినట్లు గవ్వల శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాదారి సంఘం అధ్యక్షులు కోడిజుట్టు రాజన్న, కొండపల్లి మహేష్, గోలి చందు, సందవేణి పవన్, బైరి తిరుపతి, అతం నాగేష్, గోనె మహేష్, ముగల వెంకటేష్, ఎం.డి. రిజ్వాన్, గోల్కొండ రవీందర్, దుర్వ శ్యామ్‌రావు, సాంబారి మల్లేష్, కునారపు చంద్రయ్య, ఎల్తపు సుభాష్ తదితర సామాజిక, పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## తెలంగాణ పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షల షెడ్యూల్!

మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 17



తెలంగాణలో పోలీస్ ఉద్యోగాలకు భర్తీకి సంబంధించి రాత పరీక్ష తేదీలను రాష్ట్ర పోలీస్ నియామక మండలి గురువారం అధికారికంగా విడుదల చేసింది. ఎస్సై అభ్యర్థులకు నవంబర్ 29న కానిస్టేబుల్ పోస్టులకు డిసెంబర్ 20న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్ ఎల్ పీ ఆర్ బి ఒక ప్రకటనలో తెలిపింది. హోంశాఖ పరిధిలోని పోలీస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, అగ్నిమాపక జైళ్ల శాఖలో 7,437 పోస్టు ల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. పోలీస్ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,77 064 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ వివి శ్రీనివాసరావు తెలిపారు.

## చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ పిఎం ఏ వై 2.0'మన ఇల్లు - మన గౌరవం' గృహనిర్మాణ నియామక పత్రాల పంపిణీ..

మన దునియా దినపత్రిక (ఉమ్మడిగుంటూరు జిల్లా స్టాఫర్ )



సెప్టెంబర్ 17 వ తేదీ లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయంతో 400 నుండి 750 అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం.సివిల్ స్కోర్ బాగున్న లబ్ధిదారులకు బ్యాంకులు మరియు ఎస్.హెచ్.జి (హెచ్+) గ్రూపుల ద్వారా ప్రత్యేక రుణాలు మంజూరు.పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని మరింత పెంచాలని లబ్ధిదారుల విజ్ఞప్తి.చిలకలూరిపేట పట్టణంలో ఇప్పటివరకు మొత్తం 5,520 టిట్కుకో ఇళ్ల నిర్మాణం పూర్తి.

PMAY 2.0 పథకం కింద చిలకలూరిపేట పట్టణంలో 127, ఎడ్లపాడులో 33, నాదెండ్లలో 22 చొప్పున మొత్తం 182 ఇళ్ల నూతన మంజూరు జాబితా విడుదల (మొత్తం: జనరల్ 21, ఓబీసీ 92, ఎస్సీ 47, ఎస్టీ 22). కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు తావులేదని, పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ. పేదవారికి అన్నివేళలా అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వాల సుస్థిర కొనసా

## టేకులగూడెం గ్రామంలో వరసిద్ధి వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మధుసూదన్ రావు వీఆర్వో

### అన్నదాన కార్యక్రమానికిసహకరించిన ఆలయ కమిటీ



మన దునియా ,వాజేడు, సెప్టెంబర్ 17



ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో వరసిద్ధి వినాయక గణనాథుని ప్రతిష్ఠించుకుని ఐదు రోజుల వరకు పూజలు నిర్వహిస్తామని ఎంతో భక్తి శ్రద్ధలతో భజనలతో నిర్వహిస్తామని ఆలయ కమిటీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేకంగా ఈ సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వీఆర్వో మధుసూదన్ రావు-అనసూర్యా దంపతులు అన్నదాన కార్యక్రమానికి పూర్తి ఖర్చులతో ఆలయ కమిటీకి ఇవ్వడం జరిగింది ఆ గణనాధుని ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని వరసిద్ధి వినాయకుని వేడుకున్నారు అన్న సంతర్పణ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు అందరూ కూడా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పూజారి ,వాసం లక్ష్మణరావు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వాసనానంద రావు గ్రామ సర్పంచ్ చిడేం బాలకృష్ణ కోడె రవి ఆలయ యూత్ కమిటీ వాసం పవన్ పూనేం సందీప్ వాసం శ్రీకాంత్, కుర్సం వంశీ, వాసం తరుణ్ కుమార్, పాయం సర్వేస్, యాలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# చెరిపేస్తే చెరగని చరిత్ర "సెప్టెంబర్ 17"

మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 17



ప్రపంచ ప్రజా ఉద్యమాల చరిత్రలో 'సెప్టెంబర్ 17' ఒక మహోజ్వల ఘట్టం. దానికి నేడు విమోచనమని, విద్రోహమని, ఎవరు ఏ పేరు పెట్టినా, ఏ రాజకీయ రంగు పులిమినా దాని వెనుక నిలిచిన ప్రజల పోరాటం, త్యాగాల చరిత్ర మారదు.

నిజాం నిరంకుశ పాలన, దొరల ఫ్యూడల్ దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తిరగబడిన తెలంగాణ రైతుల చరిత్ర ఇది. ఆకలి, అణచివేతకు ఎదురు నిలిచిన పేదల చరిత్ర ఇది. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన కూలీల చరిత్ర ఇది. దొరల గడీల ముందు తలవంచకుండా ఆత్మగౌరవం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కమ్యూనిస్టు వీరుల చరిత్ర ఇది. వేలాది మంది ప్రజల త్యాగాలతో నిర్మితమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సృష్టించిన చారిత్రక పరిస్థితుల్లోనే హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనం అయింది. ఈ చరిత్రకు మతం రంగు పులిమినా, ప్రజల పాత్రను మరుగున పరిచినా, ఎర్రజెండా నాయకత్వాన్ని చెరిపివేయాలని చూసినా... నాలుగు వేలమంది కమ్యూనిస్టు అమరుల రక్తంతో రాసిన చరిత్రను మాత్రం చెరిపివేయలేరు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నేటి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలతో కూడిన హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబు పాలనలోనే కొనసాగింది. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనం కావడం చరిత్రలో ఒక కీలక పరిణామం. దాన్ని ఎవరూ కాదనలేరు. అయితే ఈ విలీనం ఒక్కరోజులో జరిగిన ఘటన కాదు. దాని వెనుక తెలంగాణ పల్లెల్లో ఏళ్ల తరబడి సాగిన రైతాంగ పోరాటం, ప్రజల త్యాగాలు, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నిర్మితమైన సాయుధ ప్రతిఘటన ఉన్నాయి. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన కాలంలో బ్రిటిష్ పాలన పరిధిలోని 565 సంస్థానాలు భారత యూనియన్లో విలీనం కావడం ఒక చారిత్రక ప్రక్రియ. హైదరాబాద్ సంస్థానం విలీనం వెనుక సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యేకమైన మైలురాయి. ఆ పోరాటంతో సంబంధం లేని రాజకీయ శక్తులు నేడు సెప్టెంబర్ 17కు కొత్త అర్థాలు చెబుతూ, తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆ చరిత్రకు మతరంగులు అద్దుతున్నాయి.

ఆకలి, వెట్టిచాకిరి, దొరల దౌర్జన్యం నుంచి తిరుగుబాటు

తెలంగాణ పల్లెల్లో భూమిని దున్నేవారు రైతులు. కానీ ఆ భూమిపై హక్కు చెలాయించేవారు దొరలు, జాగీర్దార్లు, దేశ్ముఖ్లు. ఆకలితో అలమటిస్తూ వెట్టిచాకిరి చేసే ప్రజలు ఒకవైపు ఉంటే, వారి శ్రమను దోచుకుంటూ గడీల్లో సంపదను పోగేసుకునే ఫ్యూడల్ పాలక వర్గం మరోవైపు ఉండేది. వెట్టి, అక్రమ పన్నులు, బలవంతపు వసూళ్లు, భూముల ఆక్రమణలు, మహిళలపై దౌర్జన్యాలు, కులవివక్ష, దొరల గడీల ముందు ప్రజలు తలవంచాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రజాజీవితాన్ని అంధకారంలోకి నెట్టాయి. కష్టపడి పంట పండించిన రైతుకు హక్కు లేదు. తన శ్రమకు తానే యజమాని కావాలనుకున్న కూలీకి స్వేచ్ఛ లేదు. ఈ పరిస్థితుల్లోనే దొరల పెత్తనానికి వ్యతిరేకంగా ప్రజల్లో తిరుగుబాటు చైతన్యం పెరిగింది. 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1951 వరకు కొనసాగింది. ఇది కేవలం పాలకుడిని మార్చే పోరాటం కాదు. గ్రామీణ సమాజాన్ని మార్చే ప్రజా ఉద్యమం. రైతులకు హక్కులు, వెట్టిచాకిరి నిర్మూలన, దొరల గడీల ఆధిపత్యం అంతం వంటి లక్ష్యాలతో సాగిన చారిత్రక పోరాటం.

నిజాం పాలన, రజాకార్ల అరాచకాలు, ప్రజల ప్రతిఘటన

నిజాం ఉస్మాన్ అలీఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థానం ఫ్యూడల్ వ్యవస్థకు కేంద్రంగా నిలిచింది. నిజాం పాలనకు అండగా దొరలు, జాగీర్దార్లు, దేశ్ముఖ్లు ప్రజలను అణచివేశారు. కాశీం రజ్వీ ఏర్పాటు చేసిన రజాకార్ ప్రైవేట్ సైన్యం ప్రజలపై దాడులకు పాల్పడింది. మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా హింస, హత్యలు, దోపిడీలు జరిగాయి. రజాకార్లకు విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి వంటి దొరలు అండదండలు అందించారు. ఆయన రజాకార్ వ్యవస్థలో ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. మతపరంగా ఆయన హిందువే అన్న వాస్తవం ఈ చరిత్రలో ముఖ్యమైన అంశం. ఎందుకంటే నేటి రాజకీయ ప్రచారంలో నిజాం ముస్లిం పాలకుడు, ప్రజలు హిందువులు అనే సరళమైన మత విభజనతో మొత్తం పోరాటాన్ని చిత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ రజాకార్లకు మద్దతిచ్చిన దొరల్లో హిందువులు కూడా ఉన్నారు. అదే సమయంలో నిజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం ప్రజలు, మేధావులు, రచయితలు, ఉద్యమకారులు కూడా ఉన్నారు. హైదరాబాద్ సంస్థానంలో ప్రజల పక్షాన కలంతో పోరాడిన షోయబుల్లాఖాన్ను కాచిగూడ చౌరస్తాలో చేతులు నరికి హింసించి దారుణంగా హత్య చేశారు. షేక్ బందగిని కాల్చిచంపారు. దొరల దౌర్జన్యానికి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కామ్రేడ్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆలం కుందు, కవి, రచయిత, రాజకీయవేత్త మగ్దూం మోహియుద్దీన్ వంటి ముస్లిం నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారు.అందువల్ల తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందువులు ముస్లిం పాలకుడిపై చేసిన పోరాటంగా చూపించడం చారిత్రక సత్యాన్ని వక్రీకరించడమే. ఆ పోరాటం మతానికి వ్యతిరేకంగా కాదు. దోపిడీకి, ఫ్యూడల్ ఆధిపత్యానికి, వెట్టిచాకిరికి, దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా సాగింది. హిందువులు, ముస్లింలు, దళితులు, గిరిజనులు, పేద రైతులు, కూలీలు సమస్త ప్రజలు ఆ పోరాటంలో భాగస్వాములయ్యారు.

కమ్యూనిస్టుల నాయకత్వం- రైతాంగ సాయుధ పోరాటం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించింది. పుచ్చలపల్లి సుందరయ్య, దేవులపల్లి వెంకటేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, చండ్ర రాజేశ్వరరావు, మగ్దూం మోహియుద్దీన్, భీంరెడ్డి నర్సింహారెడ్డి వంటి నాయకులు ప్రజలను సంఘటితం చేశారు. గ్రామాల్లో రైతు సంఘాలు, ప్రజా కమిటీలు, పోరాట దళాలు ఏర్పడ్డాయి. దొరల గడీలకు వ్యతిరేకంగా ప్రజలు సమష్టిగా నిలబడ్డారు. మహిళలు కూడా ఈ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి నాయకురాళ్లు తుపాకీ పట్టి పోరాటానికి నాయకత్వం వహించారు. వీరనారి ఐలమ్మ భూమి హక్కు కోసం, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా నిలిచిన స్ఫూర్తిదాయక ప్రతీకగా నిలిచారు. వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు, యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టారు.కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన ఈ పోరాటం ఫలితంగా అనేక ప్రాంతాల్లో దొరల భూములు స్వాధీనం చేసుకుని పది లక్షల ఎకరాలు రైతులకు పంచారు. భూమి పంపిణీ ద్వారా భూమిలేని ప్రజలకు జీవనాధారం, సామాజిక స్థానం లభించింది.

ఆపరేషన్ పోలో- హైదరాబాద్ విలీనం

1947 ఆగస్టు 15న దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత కూడా నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర రాజ్యంగా కొనసాగించాలని ప్రయత్నించాడు. మరోవైపు తెలంగాణలో ప్రజల సాయుధ పోరాటం ఉధృతమైంది. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం 1948 సెప్టెంబర్లో హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్య చేపట్టింది. ఈ చర్యను ఆపరేషన్ పోలోగా పిలుస్తారు.భారత సైన్యం సంస్థానంలోకి ప్రవేశించడంతో నిజాం సైన్యాలు, రజాకార్ బలగాలు వెనుకడుగు వేశాయి. 1948 సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనం అయ్యే ప్రక్రియ పూర్తయింది. ఇది చరిత్రలో కీలక మలుపు. అయితే ఈ పరిణామాన్ని కేవలం భారత సైనిక చర్య ఫలితంగా మాత్రమే చూపించడం తెలంగాణ ప్రజల పాత్రను విస్మరించడమే అవుతుంది. నిజాం పాలనకు వ్యతిరేకంగా పల్లెల్లో ప్రజలు ముందే తిరుగుబాటు చేశారు. రజాకార్లను ఎదిరించారు. దొరల గడీలను కూల్చారు. భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచారు. ప్రజా పాలనకు ప్రత్యామ్నాయ రూపాలను నిర్మించారు. ఆ ప్రజా పోరాటం సృష్టించిన పరిస్థితుల్లోనే సెప్టెంబర్ 17 విలీనం జరిగింది.

నిజాం లొంగిపోయినా ఆగని ప్రజాపోరాటం

సెప్టెంబర్ 17తో నిజాం పాలనా శకం ముగిసింది. కానీ తెలంగాణ ప్రజల సమస్యలు ఒక్కరోజులో పరిష్కారం కాలేదు. నిజాం లొంగిపోయిన తర్వాత కూడా పాత దొరలు, జాగీర్దార్లు కొత్త పరిస్థితులకు అనుగుణంగా తమ వేషాలు మార్చుకుని యూనియన్ సైన్యం అండతో గ్రామాలకు చేరుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పేద రైతులకు పంచిన భూములను తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించారు. ప్రజలపై దాడులు కొనసాగాయి.ఈ నేపథ్యంలో భూములను, ప్రజల హక్కులను కాపాడుకోవడానికి పోరాటం 1951 వరకు కొనసాగింది. యూనియన్ సైన్యాల చేతిలో వేలాది మంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ప్రాణాలు కోల్పోయారు. అంటే సెప్టెంబర్ 17తో తెలంగాణ ప్రజల పోరాటం ముగియలేదు. పాలకుడు మారినా దోపిడీ వ్యవస్థ కొనసాగినంతకాలం ప్రజల పోరాటం కొనసాగుతుందని ఈ చరిత్ర స్పష్టం చేసింది. విలీనం అనంతరం నెహ్రూ-పటేల్ మార్గదర్శ కత్వంలో నిజాం ఉస్మాన్ అలీఖాన్ను రాజ్యాంగ బద్ధమైన 'రాజప్రముఖ్'గా కొనసాగించారు. 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వరకు ఆయన ఆ పదవిలో ఉన్నారు. రజాకార్ వ్యవస్థాపకుడు కాశీం రజ్వీని పాకిస్తాన్కు పంపించిన పరిణామం కూడా విలీనం తర్వాతి రాజకీయ వాస్తవాల్లో భాగమే. కాబట్టి సెప్టెంబర్ 17ను కేవలం 'విమోచన' అనే ఒక్క పదంతో ముగించడం చరిత్రను అసంపూర్ణంగా చూపించడమే.

చరిత్రను మత ఘర్షణగా చూపే కుట్రలు

సెప్టెంబర్ 17ను కొందరు 'విమోచన దినం'గా, మరికొందరు 'విద్రోహం' వంటి పేర్లతో వివరిస్తున్నారు. పేర్లు మారినా, అసలు ప్రశ్న మాత్రం ఒకటే-సెప్టెంబర్ 17కు దారి తీసిన ప్రజా చరిత్రను ఎందుకు మరుగున పెడుతున్నారు? బీజేపీతో సహా కొన్ని రాజకీయ శక్తుల ప్రచారంలో ఈ చరిత్రను హిందూ-ముస్లిం ఘర్షణగా చూపించే ప్రయత్నం కనిపిస్తోంది. నిజాం ముస్లిం పాలకుడు, ప్రజలు హిందువులు అనే వాదనతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ఒక మత విమోచనగా చిత్రించడం చరిత్రను వక్రీకరించడమే. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన షోయబుల్లాఖాన్, షేక్ బందగి, ఆలం కుందు, మగ్దూం మోహియుద్దీన్ వంటి ముస్లిం ప్రజా నాయకుల పాత్రను విస్మరించలేం. రజాకార్లకు మద్దతిచ్చిన హిందూ దొరల పాత్రను కూడా దాచి పెట్టలేం. విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి ఉదాహరణ ఈ చరిత్రను మతపరమైన గీతలతో అర్థం చేసుకోవడం ఎంత పరిమితమైనదో తెలియజేస్తుంది. సెప్టెంబర్ 17 నిజాం పాలన ముగిసిన తేదీ మాత్రమే కాదు. అది తెలంగాణ ప్రజలు సాగించిన మహత్తర పోరాటానికి చారిత్రక మైలురాయి. అది మత విజయం కాదు-ప్రజాశక్తి విజయం. అది పాలకుల దయ కాదు-రైతులు, కూలీలు, మహిళలు, గిరిజనులు, పేద ప్రజలు పోరాడిన హక్కుల చరిత్ర. అది ఒక్కరోజు సైనిక చర్య కాదు-ఏండ్ల తరబడి సాగిన ప్రజా తిరుగుబాటు నేపథ్యంలో జరిగిన పరిణామం. ఈ చరిత్రను మతవిద్వేషాలకు ఆయుధంగా మార్చే ప్రయత్నాలను తిప్పికొట్టాలి. ప్రజల పోరాట చరిత్రను ప్రజలకే తిరిగి అందించడం, ఆ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం, చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఎదుర్కోవడం-అదే సెప్టెంబర్ 17కు నిజమైన స్ఫూర్తిదినం. అదే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం. అదే మన చారిత్రక కర్తవ్యం.

# ఆత్మవిశ్వాసం, పట్టుదలతో విజయాలు సాధించాలి - డీకే అరుణ





- షాద్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శాంతిశ్రీ ఆధ్వర్యంలో..

**మన దునియా,షాద్‌నగర్:సెప్టెంబర్ 17**

షాద్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి శాంతిశ్రీ ఆధ్వర్యంలో, అలింకో సహకారంతో "సామాజిక అధికారిత శిబిర్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యురాలు డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఏడీఐపీ పథకం కింద అవసరమైన సహాయ పరికరాలు, ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దివ్యాంగులను ఉద్దేశించి డీకే అరుణ మాట్లాడుతూ.. ప్రతిభకు వైకల్యం అడ్డంకి కాదని, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఎన్నో విజయాలను సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీకే అరుణ తెలిపారు. అనంతరం దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి సహాయ పరికరాలను అందజేశారు.కార్యక్రమంలో భాగంగా పోషణ్ అభియాన్ పోస్టర్లను డీకే అరుణ ఆవిష్కరించారు. అంగన్ వాడీ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన వివిధ పోషకాహార ప్రదర్శనశాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శనశాలలను సందర్శించిన డీకే అరుణ.. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో శ్రీమతి ఉదయ, ఐసీడీఎస్ పర్యవేక్షకులు, అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, దివ్యాంగ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ తప్పనిసరి: సీపీ సాయిచైతన్య





**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్? కమిషనరేట్? పరిధిలో ఉన్న అన్ని గణేష్? మండపాలకు జియో ట్యాగింగ్? తప్పనిసరి అని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని పలు మండపాలను ఆయన సందర్శించారు.

గణేష్ మండపం జాతగ్గింగ్ పటిష్టమైన భద్రత

నిజామాబాద్, ఆర్మూర్, కమ్మర్పల్లి, మోర్తాడ్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ మండపాలలో పోలీసుల నిఘా వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందని సీపీ సాయి చైతన్య అన్నారు. నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలతో పాటు వాటి పరిసరా ప్రాంతాల్లోను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కార్యచరణ ప్రణాళికతో వెళ్తున్నామన్నారు. నిజామాబాద్ కమిషనరేట్? పరిధిలో మొత్తం 5,681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు.

గణేష్ మండపం జాతగ్గింగ్ ఆన్?లైన్ ద్వారా గణేష్ మండపాల రిజిస్ట్రేషన్

ఫ్రెండ్లీ పోలీసింగ్?లో భాగంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన పోలీస్ అనుమతులకై గణేష్ నవరాత్రి నిర్వాహకులు ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవచ్చని సీపీ తెలిపారు. పోలీసులు గణేష్ మండపాలకు కల్పించడంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రతి గణేష్ విగ్రహాన్ని జియో ట్యాగింగ్?కు అనుసంధానం చేస్తామన్నారు.

గణేష్ మండపం జాతగ్గింగ్ 24 గంటలు బ్లూకోర్ట్స్ సిబ్బంది పర్యవేక్షణ

గణేష్ మండపాలకు కల్పిస్తున్న భద్రతలో భాగంగా సెక్టార్ వారిగా విధులు నిర్వహించే బ్లూ కోర్ట్స్? పెట్రో కార్ సిబ్బంది ప్రతిరోజు మూడు షిఫ్టుల వారిగా మూడు పర్యాయాలు మండపాలను సందర్శిస్తారని సీపీ తెలిపారు. అక్కడి పరిస్థితులపై అధ్యయనం చేస్తూ భద్రత విషయంలో నిర్వాహకులకు సూచనలు చేస్తూ మండపాల వారిగా జారీ చేసినా పాయింట్ బుక్?లో సెక్టార్ పోలీసు సిబ్బంది సంతకం చేస్తారన్నారు. నిజామాబాద్ లో ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్ లో దాదావు 100 సీసీ కెమెరాల ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్?కు అనుసంధానం చేశామని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరిపిన బిజెపి మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు



**మన దునియా, వాజేడు, సెప్టెంబర్ 17**

తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి లభించిన సెప్టెంబర్ 17 చరిత్రాత్మక దినమని కొనియాడారు నిజాం పాలన రజాకార్ల అరాచకాలను ఎదిరించి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరుల త్యాగాలను తరించుకున్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాత్మక నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్థానంలో ఏదైనా తెలంగాణ విమోచన చరిత్ర కేవలం ఒక్క తేదీ కాదని అది ప్రజల పోరాట త్యాగమని జాతీయ సమైక్యతకు ప్రతి కా అని అన్నారు దేశ స్వతంత్రం కోసం తెలంగాణ విమోచన కోసం పోరాడిన సమరయోధులు ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని ఈ కార్యక్రమంలో వాజేడు మండల బిజెపి అధ్యక్షులు పెద్ది జగపతిబాబు జిల్లా ఉపాధ్యక్షులు కందుల రామ్ కిషోర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ సాగి సీతారామరాజు సీనియర్ నేత వేలం సుబ్బయ్య కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## నగరంలో నడిరోడ్డుపై దారుణ హత్య..

**నిజామాబాద్ జిల్లాలో కలకలం.**

**సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్న ఏసిపి ప్రకాష్.**



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**



నిజామాబాద్ జిల్లా నగరంలోదారుణ ఘటన చోటు చేసుకుంది. రాజారాజేంద్ర చౌరస్తా రాజరాజేంద్ర చౌక్ వద్ద మల్టీప్లెక్స్? థియేటర్? సమీపంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు.

రోడ్డుసైడ్ మర్డర్ కొబ్బరికాయలు కోసే కత్తితో..

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు థియేటర్? సమీపంలో కూరగాయలు అమ్మే ప్రాంతానికి వచ్చారు. అక్కడ హరిబాబు అనే వ్యక్తిని తమతో తెచ్చుకున్న కొబ్బరికాయలు కోసే కత్తితో నరికారు. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రెండో టౌన్? పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని జీజీహెచ్? మార్చురికి తరలించారు. ఏసీపీ ప్రకాశ్? సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

నిజామాబాద్ రోడ్డుసైడ్ మర్డర్ యూట్యూబర్? వైష్ణవి హత్య కేసులో నిందితుడు..?

హత్య గురైన హరిబాబు ప్రముఖ యూట్యూబర్? వైష్ణవి హ్యతలో నిందితుడిగా భావిస్తున్నారు. ఈ కక్షతోనే హరిబాబును హత్య చేసినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేస్తున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు తెలియనున్నాయి.

## జీఎం కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**మన దునియా, సెప్టెంబర్ 17,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులతో కలసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం మితివాదులు, అతివాదులు, ఇతర సబ్బండ వర్గాలు తమతమ మార్గాల్లో అద్భుతమైన పోరాటాలు చేశారని గుర్తుచేశారు. నిజాం సంస్థాన పాలన నుంచి అనేక రక్తార్పణాలు, సుదీర్ఘ పోరాటాల ద్వారా స్వేచ్ఛ పొందిన తెలంగాణ ప్రాంతం, తదానంతరం ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని తెలిపారు. త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకున్నప్పుడే పూర్వీకుల త్యాగాలకు సార్ధకత చేకూరుతుందన్నారు. సింగరేణి కార్మికులుగా తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించినప్పుడే రాష్ట్ర, దేశ పురోగతికి బాటలు పడతాయని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ (ఏఐటీయూసీ) బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డిజిఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, సీఎంఓఏఐ (సీఎంఓఏ ఐ) జాయింట్ సెక్రెటరీ రవి, సీనియర్ పిఓ సత్యనారాయణ, ఏఐటీయూసీ జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, జీఎం కార్యాలయంలోని హెచ్ఓడీలు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పదవ తరగతి ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ.

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**





నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన స్వతంత్ర దినోత్సవ పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ నర్సాగౌడ్ మాట్లాడుతూ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి నిజం పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక ఘట్టాన్ని నిర్మించుకొంటూ అమరుల ఉద్యమకారుల చేసుకున్నారు అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ నిర్వహించారు. ప్రతి ఇంట్లో ఆశీర్వాద దీపం వెలిగించాలని ప్రధాని ఆయురారోగ్యాల్లో దీర్ఘాయుష్యులుగా కలగాలని ఆకాంక్షిస్తూ ఆయన ప్రజలకు కోరారు.మన ప్రియతమ నాయకులు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ ఎంపీటీసీ, నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ రాజు, మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ కాలేజీలో మెడికల్ సీటు ఫ్రీగా సాధించిన ఆర్థిక స్తోమత లేక దాతల సహకారం కోసం ఎదురుచూపు

**మన దునియా, వాజేడు, సెప్టెంబర్ 17**




వాజేడు మండల కేంద్రంలోని గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందినా మోడెం ఉజ్వల కుమార్ నిరుపేద ఆదివాసి బిడ్డ నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన నోవా మెడికల్ ప్రైవేట్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సంపాదించారు ఫీజులు కట్టే సోమత లేక దాతలకోసంఎదురుచూస్తున్నారు తన తండ్రి మోడెం జనార్ధన్ ఎం ఏ బి ఈ డి చదివి నిరుద్యోగిగా మిగిలి పోవడం జరిగింది ఉద్యోగం రాలేదనే నిరాశ చెందకుండా పట్టుదలతో తాను చేసే వ్యవసాయం నమ్ముకుని తన కుమారుడి ని ఎంతో కష్టపడి ఒక ప్రయోజకుగుడిగా చేయాలని పట్టుదలతో చదివించనాని తెలిపారు తండ్రి యొక్క ఆశయాన్ని నిల బెట్టేలా తమ కుమారుడి ని మంచి డాక్టర్ గా చదివించి ప్రజలకు సేవ చేయాలని తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఆ విద్యార్థి ఎంతో పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశయాన్ని నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడని పై చదువు కొరకు ఆర్థిక స్తోమత సరిపోక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు దయచేసి మంచి మనసుతో దాతలు సహాయం అందించగలరని వేడుకుంటున్నాము ఈనెల 19వ తారీకు వరకు ఫీజు కట్టాలని కాలేజీ నుండి ఫోను రావడంతో మా తల్లిదండ్రుల దగ్గర కట్టే స్తోమత సరిపోక ఇబ్బంది పడుతున్నారు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు దాతలు ఎవరికీ తోచిన సహాయం వారు చేయగలరని నా ఫోన్ పే నెంబర్ 8978469107 ఈ నెంబర్కు ఫోన్ పే చేయగలరని వేడు కుంటున్నా ము

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎగ్రా పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.

## సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసింది--కోల్ ఇండియా మాదిరిగా జేబీసీసీఐ సంఘాలకు సమాన అవకాశం కల్పించాలి

**సింగరేణి సంస్థపరంగా వాస్తవ లాభాలు ప్రకటించి వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలి**

**12వ వేతన కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలి**

**యాదగిరి సత్తయ్య వర్కింగ్ ప్రెసిడెంట్.**

**మన దునియా, సెప్టెంబర్ 17,మంచిర్యాల జిల్లా**




మందమరి ప్రెస్ క్లబ్ పత్రిక విలేకరుల సమావేశంలో యాదగిరి సత్తయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల కాల పరిమితి ముగిసిన నేపథ్యంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు జేబీసీసీఐ లో ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక సంఘాలకు కోల్ ఇండియా (సీల్) మాదిరిగా సమాన ప్రాతినిధ్యం, సమాన హోదా కల్పించాలని డిమాండ్ చేసినారు.కోల్ ఇండియాలో అనుసరిస్తున్న విధానాన్ని సింగరేణిలో కూడా అమలు చేయాలని గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు జేబీసీసీఐ ప్రాతినిధ్య సంఘాలన్నింటినీ అధికారిక సమావేశాలు, చర్చలు, కార్మికుల సంక్షేమం సేఫ్టీ, మైన్స్ కమిటీ వెల్ఫేర్, కార్మిక సంక్షేమానికి సంబంధించిన ఇతర సమావేశాలకు సమానంగా ఆహ్వానించాలని డిమాండ్ చేసినారు.జేబీసీసీఐ లో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి సంఘానికీ కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సమాన అవకాశం ఉండాలి. లిగతంలో కూడా ఎన్నికలు జరిగే వరకు ఇటువంటి విధానాన్ని అనుసరించినందుని, అదే ప్రజాస్వామ్య పద్ధతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసినారు.సింగరేణి సంస్థ పరంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి అడల్ట్స్ లాభాలను వెంటనే ప్రకటించాలని, వాస్తవ లాభాలపైన 40 శాతం వాటా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమం లో యాదగిరి సత్తయ్య సింగరేణి కోల్ మైండ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్మిక సంఘం,కారంపూడి శ్రీనివాస్ రావు, గుర్రం ప్రదీప్ కుమార్,ఏరియా ఉపాధ్యక్షులు,చెట్టి వీరన్న మందమర్రి ఏరియా కార్యదర్శి దీక్షితులు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నిజామ్ సర్కార్ లొంగిపోయిన రోజే తెలంగాణ విమోచన దినోత్సవం






**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామ్ సర్కార్ కు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన తెలంగాణ ప్రజల పోరాటపటిమ పేరేన్నికగన్నదని నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లాకోర్టు చౌరస్తాలో జాతీయ పతకాన్ని ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు.భారత దేశానికి బ్రిటిష్ వలస పాలకుల నుండి స్వాతంత్రం సిద్దించిన సంవత్సరం కాలం తరువాత తెలంగాణ సంస్థనానికి నిజామ్ పాలన నుండి విముక్తి లభించిందని ఆయన పేర్కొన్నారు. నిజామ్ ఉసిగొల్పిన రజాకార్ల రాక్షసకాండతో ఎంతోమంది ప్రజలు అమరులు అయినారని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం తెలంగాణ ప్రజలు చేశారని తెలిపారు. దేశ హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత సైన్యంను తెలంగాణకు పంపించి నిజామ్ సర్కార్ ను, రజాకార్లను అంతంచేసి భారత యూనియన్ లో కలిపివేసి తెలంగాణ నిజామ్ విముక్తి ప్రధాత అని నల్ల సుభాష్ రెడ్డి వివరించారు.న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ. నిజామ్ సర్కార్ తెలంగాణ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించివేసి క్రూరమైన పాలన చేశాడని అన్నారు. నిజామ్ నిరంకుశాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి తెలంగాణకు స్ఫూర్తిదాత అయ్యారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బిట్ల రవి, అడ్వకేట్ బాలరాజ్ అడ్వకేట్ విగ్నేష్, అడ్వకేట్ శ్రీనివాస్, అడ్వకేట్ మాణిక్ రాజ్, ఆశ నారాయణ,నిషాంత్ ఆస్టిన్, పిల్లి శ్రీకాంత్, రెంజర్ల సురేష్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు సానుభూతి కాదు.. అవకాశాలు కావాలి: ఎంపీ అర్వింద్?

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

దివ్యాంగులకు సానుభూతి కాదు.. అవకాశాలు కావాలని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. నగరంలో నిజామాబాద్ సెప్టెంబర్ 17ను సేవాదినంగా భావిస్తూ, పీఎం మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయక పరికరాలు అందించారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దివ్యాంగులకు సానుభూతి కాదు.. అవకాశాలు, గౌరవం, సాధికారత అవసరమని ఎంపీ స్పష్టం చేశారు. సహాయక పరికరాలు వారి ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి సాధనాలని పేర్కొన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రూ.2.10 కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు 1,000 మంది దివ్యాంగులు, వయోవృద్ధులకు వివిధ రకాల సహాయక పరికరాలు అందించడం ద్వారా ప్రయోజనం చేకూరనుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 19 రకాల సహాయక పరికరాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్?కు ఎంపీ అర్వింద్ కృతజ్ఞతలు తెలిపారు.

వెయ్యి మంది దివ్యాంగులకు..

నిజామాబాద్ నార్త్, ఆర్మూర్, బోధన్, జగిత్యాల కోరుట్ల ప్రాంతాల్లో ఇప్పటికే సుమారు 1000 మంది దివ్యాంగులను గుర్తించామని, మిగిలిన అర్హుల గుర్తింపు ప్రక్రియను కూడా కొనసాగిస్తామని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉన్న అర్హులెవరూ ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ , జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి , స్రవంతి రెడ్డి, ప్రమోద్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, వైష్ణవి సుధా, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, మహిళా శిశు వికలాంగుల శాఖ జిల్లా అధికారి సౌందర్య, అలింకో ప్రతినిధులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ | శుక్రవారం | 18 | 2026


# సుస్థిర పాలనతో ముందుకెళ్తున్నాం: ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా :**

సుస్థిర పాలనతో ముందుకెళ్తున్నాం: ప్రభుత్వ సలహాదారు సుదర్శన్? రెడ్డిరాష్ట్రంలో సుస్థిర పాలనతో కాంగ్రెస్? ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్? రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలనా డే రాష్ట్రంలో సుస్థిర పాలనతో కాంగ్రెస్? ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్? రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కలెక్టరేట్? ఆవరణలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజా పాలన స్వేచ్ఛావాయువు పీల్చుకున్న రోజు..

తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా అప్పటి వరకు పల్లెలలో నెలకొన్న వెట్టి చాకిరీ, భావ వ్యక్తీకరణపై ఆంక్షలు, మాతృ భాష అణిచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు పోయి 17 సెప్టెంబర్ 1948న హైదరాబాద్ సంస్థానం రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చిందన్నారు. నేడు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలకు స్వర్గధామంగా పేరొందిందన్నారు. జిల్లాలో రైతు భరోసా, మహాలక్ష్మి, గృహ జ్యోతి, చేయూత పథకం, రైతు ఋణ మాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం సజావుగా జరుగుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిజామాబాద్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

తెలంగాణ ప్రజా పాలనా డే రైతు భరోసా..

రైతు భరోసా పథకం ద్వారా వానాకాలం 2026 సీజనుకు గాను జిల్లాలో 2,75,000 మంది రైతులకు ఇప్పటి వరకు రూ.316 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామన్నారు. జిల్లాలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 75,728 కొత్త ఆహార భద్రత కార్డులు మంజూరు చేశామని తెలిపారు. మొత్తం 4 ,77,780 ఆహార భద్రత కార్డుల ద్వారా 16,9,447 మంది ప్రజలు లబ్ది పొందుతున్నారు. జిల్లాలో 2026-27 ఖరీఫ్ సీజన్‌కు గాను, 736 కొనుగోలు కేంద్రాల ద్వారా 6,50,000వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు అంచనా వేశామన్నారు. అక్టోబర్ 1 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల పథకం

జిల్లాలో మొదటి దశ కింద 17,151 ఇళ్లు మంజూరు చేశామన్నారు. అందులో 10,071 పూర్తయ్యాయన్నారు. మిగిలిన 7,800 ఇళ్లు పురోగతిలో ఉన్నాయన్నారు. రెండోదశలో ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లు కేటాయించామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 10 కోట్ల 38 లక్షల మంది మహిళా ప్రయాణీకులు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్? భుజంగరావు, సీపీ సాయిచైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించి సేవలు పెంచండి




**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఈరోజు ట్రైనీ కలెక్టర్ సురేష్ పామూరి ఐఏఎస్ వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించి నాణ్యమైన సేవలు అందించాలని, విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, జవాబు దారి తనం కలిగి ఉండాలని, నాణ్యమైన సమాచారము, రిపోర్టులను మరియు రికార్డులను కలిగి ఉండాలని అన్నారు. మన పరిధిలో కాపాడగలిగే ప్రతి ప్రాణాన్ని, మాతా శిశు మరణాలను కాపాడాలని అన్నారు. జిల్లా ఉప వైద్యాధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్ అధికారులు, క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలను రాండంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు ప్రతిరోజు గృహ సందర్శన చేయాలని తెలియజేశారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని విడివిడిగా ప్రత్యేక ఏజెండాతో సమీక్ష నిర్వహించాలన్నారు. పీహెచ్సీ స్థాయిలో అందించే అన్ని ఆరోగ్య సేవల రికార్డులను అప్డేట్ చేయాలని, రోగ నిర్ధారణ శిబిరాలను తరచుగా నిర్వహించాలని అన్నారు. విధుల్లో ఉన్న వైద్యాధికారులపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తించరాదని అట్లా ఎక్కడైనా సంభవిస్తే డిఎమ్‌హెచ్‌ఓ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. బయో మెడికల్ జీవ వ్యర్థాలను నియమ నిబంధనల కనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏజెన్సీ వాహనాలలో మాత్రమే తరలించాలని ఎక్కడపడితే అక్కడ మునిసిపల్ చెత్త చెదారంలో వేయరాదన్నారు. ప్రతి ఆశ తన యొక్క విధుల గురించి తెలుసుకోవాలని, పీహెచ్సీల వారీగా సోషల్ మీడియా అకౌంట్లో నిర్వహించిన కార్యక్రమాలను పోస్ట్ చేయాలన్నారు. ఏఎన్ఎం మరియు అంగన్వాడి కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుతూ శ్యామ్ మామ్ చిన్నారులను గుర్తించి, జి జి హెచ్ లోని ఎన్ఆర్సికి రిఫర్ చేసి చికిత్స అందించడమే కాకుండా వారిని ఫాలో అప్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ సూచించిన ప్రతి అంశాన్ని పరిశీలించి ప్రతి పీహెచ్సీ పరిధిలో అమలుపరుస్తామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సూపరిండెంట్ (డిసిహెచ్ఎస్) డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విద్య డాక్టర్ రవీందర్ డాక్టర్ సికందర్ వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రోగ్రాం అధికారులు, వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో నిందితుడి దారుణ హత్య..!

## తానే చంపానంటూ వైష్ణవి సోదరుడి వీడియో రిలీజ్!

**కోరుట్లలో లొంగిపోయిన సంతోష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.**



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**



రాష్ట్రంలో సంచలనం రేపిన ప్రముఖ యూట్యూబర్? వైష్ణవి హత్య కేసులో నిందితుడు నిజామాబాద్ నగరంలో దారుణ హత్యకు గురయ్యాడు. ప్రముఖ యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబు హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ హత్య కేసులో సరికొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. హరిబాబును తానే హత్య చేసినట్లు వైష్ణవి సోదరుడు సంతోష్ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేస్తూ బహిరంగంగా అంగీకరించాడు.

వైష్ణవి హస్బెండ్ మర్డర్ కేసు "నా చెల్లిని చంపినవాడిని వదల్లేదు!"

హరిబాబు హత్య అనంతరం సంతోష్ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేస్తూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. "నా చెల్లిని చంపినవాడిని నేనే చంపేశాను. నా చెల్లి వైష్ణవికి జరిగిన ఘోరం, అన్యాయం సమాజంలో మరే ఆడబిడ్డకు జరగకూడదు" అని ఆ వీడియోలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

హార్వార్డ్ కోర్సెస్ ఇన్ హైదరాబాద్ డిసెంబర్ నుంచి హైదరాబాద్‌లో హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ కోర్సులు : సీఎం రేవంత్?

వైష్ణవి హస్బెండ్ మర్డర్ కేసు పోలీసుల ఎదుట లొంగుబాటుహరిబాబును అంతమొందించిన తర్వాత తాను నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్నానని, పోలీసులకు లొంగిపోతున్నట్లు సంతోష్ తెలిపాడు. యూట్యూబర్ వైష్ణవి మృతి ఘటన తర్వాత ఆమె కుటుంబ సభ్యులు, భర్త హరిబాబు మధ్య తీవ్ర వివాదం నడుస్తోంది. ఈ క్రమంలోనే పగ పెంచుకున్న వైష్ణవి సోదరుడు సంతోష్ ఈ హత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం. వీడియో వైరల్ కావడంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు వేగవంతం చేశారు. కోరుట్లలో లొంగిపోయిన సంతోష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ హత్య వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

సంతోష్? భార్య సెల్ఫీ వీడియో...

కాగా, నిందితుడు సంతోష్ భార్య కూడా ఒక వీడియో విడుదల చేశారు. గతేడాది ఇదే రోజు (సెప్టెంబరు 17) చిట్టి (వైష్ణవి) హత్యకు గురైన విషయాన్ని గుర్తుచేశారు. వైష్ణవి భర్త హరిబాబు హత్యతో తన చిట్టికి న్యాయం జరిగిందని నమ్ముతున్నట్లు పేర్కొన్నారు.

## 'కాకా' రిలీజ్ పై బిగ్ అప్ డేట్.. చిరంజీవి ఫ్యాన్స్ లో జోష్

మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అదిరిపోయే శుభవార్త అందించింది. చిరంజీవి కథానాయకుడిగా, డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కాకా'. తాజాగా, కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. 2027 సంక్రాంతి పండగ కానుకగా జనవరి 13న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేయడంతో సినిమా విడుదలపై గత కొంతకాలంగా ఉన్న సందిగ్ధతకు తెరపడింది. చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' చిత్రం సంక్రాంతికి విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన విషయం తెలిసిందే. మళ్లీ అదే కాంబినేషన్‌లో, అదే పండగ సీజన్‌కు వస్తుండటంతో 'కాకా'పై అంచనాలు భారీగా పెరిగాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ ఈ చిత్రాన్ని పాన్-ఇండియా స్థాయిలో, భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. "అన్ని ఊహాగానాలకు ముగింపు పలుకుతూ.. 2027 సంక్రాంతికి 'కాకా' వస్తోంది. మెగాస్టార్ చిరంజీవి గారు, డైరెక్టర్ బాబీలతో మా సినిమా 2027 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తుంది. త్వరలోనే ఫస్ట్ సింగిల్" అని నిర్మాణ సంస్థ తమ పోస్టులో పేర్కొంది. ఈ ప్రకటనతో మెగా అభిమానుల్లో పండగ వాతావరణం నెలకొంది. విడుదల తేదీతో పాటు, తొలి సింగిల్ కూడా త్వరలో రానుండటంతో సినిమా ప్రమోషన్లు వేగం పుంజుకోనున్నాయని స్పష్టమవుతోంది.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## నా సినీ ప్రయాణంలో నా తండ్రి ప్రోత్సాహం మరువలేనిది: సీఎం విజయ్ కుమారుడు జేసన్



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ వారసుడు జేసన్ సంజయ్ సినీ పరిశ్రమలోకి దర్శకుడిగా అడుగుపెడుతున్నాడు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రం 'సిగ్మా' ద్వారా అతడు మెగాఫోన్ పట్టాడు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేక మీడియా సమావేశం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన దర్శకుడు జేసన్ సంజయ్ మాట్లాడుతూ... విదేశాల్లో స్క్రీన్ రైటింగ్, డైరెక్షన్ కోర్సులు పూర్తి చేసి సినిమా నిర్మాణంలోని 24 క్రాఫ్ట్స్‌పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకున్నట్లు వెల్లడించాడు. తన సినీ ప్రయాణంలో తండ్రి విజయ్ ప్రోత్సాహం మరువలేనిదని, 'మైఖేల్' సినిమాలో సందీప్ కిషన్ అభినయం బాగా నచ్చడంతోనే ఈ కథకు ఆయనను ఎంపిక చేసుకున్నానని చెప్పాడు. ఈ తొలి చిత్రాన్ని వెండితెరపై వీక్షించేందుకు తన తండ్రి ఎంతో ఆత్రుతగా నిరీక్షిస్తున్నారని జేసన్ హర్షం వ్యక్తం చేశాడు.ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన కథానాయికగా నటిస్తున్న ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ, 'సిగ్మా' తన మొదటి తమిళ ప్రాజెక్ట్ అయినప్పటికీ పాత్ర ప్రాధాన్యత రీత్యా తన సొంత గొంతుతోనే డబ్బింగ్ చెప్పుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ వైవిధ్యమైన చిత్రం ప్రేక్షకులను విశేషంగా అలరిస్తుందని హీరో సందీప్ కిషన్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

# చిరంజీవికి జోడీగా స్నేహా..?

## 'కాకా'పై భారీ అంచనాలు

### చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్లో వస్తున్న 'కాకా'

### చిరంజీవి భార్య పాత్రకు స్నేహను తీసుకుంటున్నట్టు వార్తలు

### ఆక్వా పరిశ్రమలో పనిచేసే ఒక సాధారణ వ్యక్తి కథాంశంతో వస్తున్న చిత్రం

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా చిత్రం 'కాకా'పై చుట్టూ ఇండస్ట్రీలో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రంలో సీనియర్ నటి స్నేహ చిరంజీవికి జోడీగా భార్య పాత్రలో కనిపించనున్నారనే వార్త సినీ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ కాంబినేషన్ నిజమైతే టాలీవుడ్ సీనియర్ టాప్ స్టార్లయిన నాగార్జున, వెంకటేశ్, బాలకృష్ణలతో పాటు చిరంజీవితోనూ నటించిన అరుదైన మైలురాయిని స్నేహ సొంతం చేసుకుంటారు. మరోవైపు, చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడ్యూసర్లతో చిరంజీవి ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, త్వరలోనే ఫస్ట్ సింగిల్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఆక్వా పరిశ్రమలో పనిచేసే 'కె. సత్యం' అనే సాధారణ వ్యక్తి వెనుక ఉన్న భిన్నమైన యాక్షన్ కోణంతో సాగే కథలో నటి అనశ్వర రాజన్ 'అమ్ములు పాప'గా ముఖ్య పాత్ర పోషిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ వేగంగా అడుగులు వేస్తున్నారు.





# ప్రెగ్నెన్సీతోనే కెమెరా ముందుకు..

# సమంత కొత్త ప్రయాణం

మాతృత్వాన్ని ఆస్వాదించేందుకు సిద్ధమవుతున్న నటి సమంత.. మరోవైపు తన వృత్తిపరమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. తొలి బిడ్డ కోసం ఎదురుచూస్తున్న ఆమె 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందుకోసం చెన్నై వెళ్లినట్లు సమంత సన్నిహిత వర్గాలు తెలిపాయి. సమంతకు ప్రస్తుతం ఏడో నెల అని సమాచారం. ఈ ప్రత్యేక సమయంలోనూ ఆమె షూటింగ్‌లో పాల్గొనడం ఆసక్తిని పెంచుతోంది. ఈ కార్యక్రమంలో సమంత ఎలాంటి పాత్ర పోషించనున్నారనే దానిపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడికాలేదు.కొత్త షోపై సమంత గతంలోనే తన ఉత్సాహాన్ని పంచుకున్నారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలకు ఇది పూర్తిగా భిన్నమైనదని చెప్పారు. ఆహారం మనుషులను దగ్గర చేస్తుందని.. కొత్త జ్ఞాపకాలను సృష్టిస్తుందని పేర్కొన్నారు.“ఇప్పటివరకు నేను చేసిన వాటికి ఇది భిన్నమైన కార్యక్రమం. అందుకే ఈ అవకాశాన్ని కాదనలేకపోయా. ఆహారం మనుషులను కలుపుతుంది. జ్ఞాపకాలను సృష్టిస్తుంది. కెమెరాలకు సాధారణంగా కనిపించని మనలోని మరో కోణాన్ని బయటకు తీసుకొస్తుంది” అని సమంత చెప్పారు. తమ అభిమాన తమిళ సినీ తారలు వంటగదిలోకి అడుగుపెట్టి సాహసాలు చేయడం, తప్పులు చేయడం, తమను తాము ఆశ్చర్యపరచుకోవడం చూడాలని ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో పాల్గొనే సెలబ్రిటీల పేర్లను మాత్రం సమంత వెల్లడించలేదు. “ఇప్పుడే ఎవరు వంట చేస్తున్నారో చెప్పేస్తే సరదా ఏముంటుంది?” అంటూ ఆసక్తి పెంచారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన 'మాస్టర్‌చెఫ్' ఫార్మాట్ ఆధారంగా 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్' రూపొందుతోంది. తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఇందులో వంటల పోటీలో పాల్గొంటారు. తమిళ ప్రేక్షకులకు తగ్గట్టుగా స్థానిక అంశాలను జోడిస్తున్నారు.బనిజయ్ ఆసియా ఈ షోను నిర్మిస్తోంది. త్వరలో సోనీ విళా, సోనీ లివ్‌లో ప్రసారం కానుంది. మరోవైపు సమంత తన భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి తొలి బిడ్డ రాక కోసం ఎదురుచూస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com